# ప్రజల మాట ప్రగతి బాట

# మల్కాజిగిరి నియోజకవర్గం



## శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు..

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం సైనిక్‌పురి శంకర్‌మఠ్ విజయ వినాయక దేవాలయంలో శారదాంబ అమ్మవారు శ్రీరాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చనలు, అఖండ దీపారాధన, గణపతి పూజలతోపాటు హోమాలు నిర్వహించినట్లు దేవాలయ దర్మాధికారి పండరీనాథ్, మేనేజర్ సుబ్రమణ్యాన్ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. *– నేరేడ్‌మెట్, అక్టోబర్ 24*

## నేడు ఉచిత వైద్య శిబిరం

మల్కాజిగిరి, అక్టోబర్ 24: మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ డివిజన్ రామకృష్ణాపురంలోని చర్చి దగ్గర బుధవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేయనున్నామని ఆయన తెలిపారు.

## హైదరాబాద్ ఉద్యమ నేత భాస్కర్‌రావుకు నివాళి..

చర్లపల్లి, అక్టోబర్ 24 : ఏఎస్‌రావునగర్ డివిజన్, కమలానగర్‌లో సీపీఎం నాయకుడు, హైదరాబాద్ ఉద్యమ నేత ఎన్‌వీ.భాస్కర్‌రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బీజీ నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ.. హైదరాబాద్ ఉద్యమాన్ని భాస్కర్‌రావు విస్తరించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు. భాస్కర్‌రావు ఆశయ సాధన కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అనంతరం భాస్కర్‌రావు కుమార్తె నిర్మల, రాష్ట్ర నాయకులు దేవిరెడ్డి, గొడుగు యాదగిరిరావు, పీబీ.చారి, ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్‌బాబు, రాజమల్లు, శివనారాయణ, జయరాజ్, శారద, వెంకటేశ్వర్‌రావు, ఉన్నికృష్ణన్, ఎన్.శ్రీనివాస్, మల్లేశ్, శ్రీనివాస్, ఆర్‌ఎస్ ఆర్.ప్రసాద్, రాఘవరావు, దుర్గయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

## కారు డ్రైవర్ ఆత్మహత్య

దుండిగల్,అక్టోబర్24: ఆర్థిక ఇబ్బందులు అధికం కావడంతో ఓ వ్యక్తి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, సదాశివాపేట్, ఆరుట్లకు చెందిన కాసాల మాణిక్యరెడ్డి కుటుంబం సుభాశ్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీలో స్థిరపడింది. వీరి కొడుకు భరత్‌రెడ్డి(34) తల్లిదండ్రులతో వేరుపడి భార్య అశ్విని, పిల్లలతో కలిసి సూరారం కాలనీలోని ఎన్టీఆర్‌నగర్‌లో నివాసముంటున్నారు. కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కొన్ని రోజులుగా సరిగ్గా పనులు దొరకకపోవడంతో అప్పులు చేశాడు. అవి తీర్చేమార్గం లేకపోడవంతో మనస్తాపం చెందిన భరత్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేశారు.




గౌతంనగర్ డివిజన్ లక్ష్మీసాయి గార్డెన్‌లో దాండియా, గర్బా మహోత్సవానికి హాజరైన మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి , తదితరులు



దయానంద్‌నగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## గెలిపిస్తే ..మీకు సేవలు చేస్తా

### మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 24: బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే.. మీకు సేవలు చేసుకుంటానని మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గౌతంనగర్ డివిజన్‌లోని లక్ష్మీసాయి గార్డెన్‌లో మార్వాడీ సిర్విక్ నవయుగ మండల్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో దాండియా, గర్బా మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే.. దయానంద్‌నగర్‌లో అమ్మ వారికి పూజలు చేశారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు మేకల సునీతా రాము యాదవ్, మురుగేశ్, నాయకులు రాముయాదవ్, మార్వాడీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి..

### బీఆర్ఎస్ కేవీ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్


మల్కాజిగిరి, అక్టోబర్ 24: రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు సంబు ప్రభాకర్ అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్మిక విభాగం నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ .. మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి .. ప్రజలందరి కష్టసుఖాల్లో పాలుపంచు కోవడం హర్షణీయమని అన్నారు. కరోనా సమయంతో కార్మికుల ఆరోగ్యానికి తన స్వంత డబ్బుతో అరుంధతి ఆస్పటర్‌లో చికిత్సలు అందించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరిలో పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రాజయ్య, వీఎస్ఎన్ చారి, సారాజోద్దీన్, సంతోష్‌కుమార్, నగేశ్, ఫయిముద్దీన్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బోయిన్‌పల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్మిక విభాగం నాయకులతో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



గౌతంనగర్ డివిజన్, ఐఎన్ నగర్‌లో జరిగిన అమ్మవారి పూజలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్ డివిజన్‌లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి తండ్రి లక్ష్మణ్‌రెడ్డి

## దసరా సంబురాలు..

మల్కాజిగిరి, అల్వాల్, అక్టోబర్ 24: మల్కాజిగిరి నియోజకవర్గంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయాల్లో విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులకు జమ్మిని పంచుతూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే.. పలు ప్రాంతాల్లో రావణాసూరుడి కటౌట్‌లను ఏర్పాటు చేసి దహనం చేశారు. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో జరిగిన వేడుకలకు మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి , తదితరులు హాజరయ్యారు. అల్వాల్ సర్కిల్‌లోని అమ్మవారికి మర్రి రాజశేఖర్ రెడ్డి, అతని తండ్రి లక్ష్మణ్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మురుగేశ్, నాయకులు రాముయాదవ్, వేణునాయుడు, ప్రేమ్, మల్లేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మౌలాలి డివిజన్ ,సాయినాథ్‌పురంలో అమ్మవారి పూజలకు హాజరైన అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని సత్కరిస్తున్న భక్తులు



గౌతంనగర్ డివిజన్‌లో జరిగిన దసరా వేడుకలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, తదితరులు



అల్వాల్ డివిజన్‌లోని అమ్మవారి మండపం వద్ద అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

**FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES (Order V Rules 3 & 5)**
**IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL - MALKAJGIRI DIST., AT: MALKAJGIRI**
**OS. NO: 712 OF 2022**

**Between:**
UBI (Erstwhile Andhra Bank), Anandbagh Branch, through its Branch Manager & Authorized Officer, **....Plaintiff**
AND
M/s Care Pharmaceuticals **...Defendant**
To,
M/s Care Pharmaceuticals Rep. by its Prop. Arunagiri Ramanujam, Aged about 73 years, Occ: Business, R/o: plot No.50, H.No.25/40/27, Road No.1, Anantha Saraswathi Nagar, East Anandbagh, Malkajgiri, Medchal-Malkajgiri Dist.,- T.S 047
Whereas the **above mentioned plaintiff** has instituted as suit against you for **Recovery of money** you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **08th day of November 2023 at 10-30 O' Clock**, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence. Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.
GIVEN under my hand seal of this court this 20th Day of September 2023

**Sd/- M. KANAKA DURGA,**
LL.M,M.COM, MBA, **Advocate**
19-4, Niharika Nivas,Gautamnagar Road, Near Railgate, Malkajgiri Medchal-Malkajgiri, T.S-500047 Cell: +91 9030484458